నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం
18 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



## జిల్లాలో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

- 27506 గాను 27350 విద్యార్థుల హాజరు
- జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు 150 కేంద్రాలలోసోమవారంప్రారంభమయ్యాయి. ఏపీఓఎస్ ఎస్ పరీక్షలు 8 కేంద్రాలలో ప్రశాంతంగా జరిగినట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 10వ తరగతిలో 27506 విద్యార్థులకుగాను 27350 హాజరైనట్లు, 156 మంది గైరుహాజరైనట్లు, 147 మంది ప్రైవేటు అభ్యర్థులలకు గాను 105 మంది హాజరైనట్లు, ఏపీఓఎస్ ఎస్ పరీక్షకు 12 మందికి గాను 09 మంది హాజరైనట్లు కలెక్టర్ గుంటూరు వారు నగరంలోని బ్రాడిపేట నందు గల శారద నికేతన్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు రాష్ట్ర పరిశీలకులు. పి. పార్వతి 8 పరీక్షా కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల విభాగము డైరెక్టర్, కె.వి.శ్రీనివాసులు రెడ్డి 2 పరీక్ష కేంద్రాలను, గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి.రేణుక 05 పరీక్ష కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ లు 56 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలియజేసిరి, గుంటూరు నగరంలోని మార్కెట్ సెంటర్ నందు గల హిందు కాలేజి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి హాజరవుతున్న విద్యార్థుల రోల్ నెంబర్లకు సంబంధించిన డిస్ప్లే బోర్డు లు సరిగా పెట్టకుండా సంబంధిత ఛీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు పేపర్ల నిమిత్తం పోలీసు స్టేషన్కు వెళ్ళడంతో తల్లిదండ్రులు 8:15 నిమిషాల ప్రాంతములో పరీక్షా కేంద్రంలో పిల్లలకు సంబంధించిన 10వ తరగతి హాజరవుతున్న విద్యార్థుల రోల్ నెంబర్లకు సంబంధించిన బోర్డు ఎందుకు మిగతా 3వ పేజీలో

## అమరావతికి భారీ గ్రాంట్ ఇస్తారా ?

- ఏప్రిల్ 15న ప్రధాని అమరావతి వచ్చే అవకాశం
- రూ 47 వేల కోట్లతో అభివృద్ధి పనులకు సన్నాహాలు
- ఇప్పటికే టెండర్లు ఖరారు చేసేపనిలో సి ఆర్ డి ఏ కసరత్తు



**అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం భారీ గ్రాంట్ ఇస్తుందా అనే దానిపై రాజధాని ప్రాంతంలో జోరుగా చర్చలు సాగుతున్నాయి. రాజధాని పునర్నిర్మాణానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి రానున్నారు. అమరావతిని రాజధానిగా ప్రకటించిన తొలిసారి ప్రధాని నరేంద్ర మోడీ ఇక్కడికి వచ్చి శంకుస్థాపన చేశారు. అయితే ఈసారి ప్రధాని అమరావతికి వస్తున్నందున కూటమి ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టుకుంది. అమరావతి నిర్మాణానికి అప్పులు కాకుండా గ్రాంటు రూపంలో నిధులు ఇస్తే మేలు జరుగుతుంది అని కూటమి సర్కార్ భావిస్తోంది, ప్రధాని చేతుల మీదుగా ఏకంగా వేలకోట్ల రూపాయల తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని ప్రభుత్వ పెద్దలు ఇప్పటికే ప్రకటించారు. ఏప్రిల్ 15న ప్రధాని మోదీ అమరావతి వస్తున్నట్లు ప్రాథమిక సంకేతాలు. అందాయి. ప్రధానిని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించేందుకు మంగళవారం ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్తున్నట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి దగ్గర నుంచి పరిశీలిస్తే వారి లెక్కల్లో అమరావతికి టాప్ ప్రయారిటీ ఉన్నట్లు తెలుస్తోంది. రాజధానిపై ప్రభుత్వం వేస్తున్న అడుగులు కూడా ఇదే విషయాన్ని తేట తెల్లం చేస్తున్నాయి. ఒక నిర్దిష్ట కాల పరిధిలో రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకుగాను సి ఆర్ డి ఏ అధికారులు, పురపాలక శాఖ తో కలిసి భారీగా కసరత్తు చేస్తున్నారు. నిర్దిష్ట కాలంలోగా అమరావతి రాజధాని నిర్మాణం పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది..**

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకు మరోసారి దేశ ప్రధాని హెూదాలో నరేంద్ర మోడీ వస్తున్నారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకు మరోసారి దేశ ప్రధాని హెూదాలో నరేంద్ర మోడీ వస్తున్నారు. ఆయన చేతుల మీదుగా ఏప్రిల్ 15న ఏకంగా 47 వేల కోట్ల అమరావతి రాజధాని పనులకు శ్రీకారం చుడతారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీని ఆహ్వానించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 18న ఢిల్లీకి వెళ్తున్నారు. ఆయన బుధవారం ప్రధానితో భేటీ అయి అమరావతి రాజధాని సహా అనేక విషయాలు చర్చిస్తారు అని అంటున్నారు. అమరావతి రాజధాని అన్నది ఏపీ ప్రభుత్వానికి టాప్ ప్రయారిటీగా ఉంది. దాంతో ఈ విషయం మీద ఫుల్ ఫోకస్ పెడుతోంది. ఇక అమరావతి రాజధాని కోసం ప్రపంచ బ్యాంక్, ఆసియన్ బ్యాంక్ హడ్కో నుంచి పెద్ద ఎత్తున రుణాలు అయితే వస్తున్నాయి. వీటితో పాటు ఏపీ ప్రభుత్వం మిగతా 3వ పేజీలో




## డ్వాక్రా లోన్ నగదు లీడర్లు కాజేశారు

- పల్నాడు జిల్లాలో పోలీసులకు ఫిర్యాదుల వెల్లువ
- ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పి కె.శీనివాస్ రావు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను సోమవారం పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 74 ఫిర్యాదులు అందాయని తెలిపారు. నరసరావుపేట ఇస్లాంపేటకు చెందిన అవనిగడ్డ శిరీష మరియు ఆమె తల్లి డ్వాక్రా సంఘం లో సభ్యులుగా ఉన్నట్లు, ఆ గ్రూపు లోని లీడర్లు అయిన రామలక్ష్మి, త్రివేణి డ్వాక్రా గ్రూపు లోను 20 లక్షలు కొరకు ఫిర్యాదుదారు మరియు ఆమె తల్లి చేత సంతకాలు చేయించుకుని తీసుకున్నట్లు, ఈ విషయం గురించి వారిని అడుగగా మీకు రావలసిన లోను మేము ఇవ్వము, మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ బూతులు తిట్టినట్లు, ఎస్బిఐ బజారు బ్రాంచ్ మేనేజర్ అయిన రమేష్ బాబు వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. కావున ఫిర్యాదుకి మరియు మిగతా 3వ పేజీలో

### ప్రభుత్వం నిర్వహించే సర్వేలను

## తక్షణమే పూర్తి చేయండి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలను నిర్దేశించిన సమయానికి సక్రమంగా పూర్తి చేసేలా రోజువారి లక్ష్యాలను నిర్దేశించి వాటిని అధిగమించేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సచివాలయ ఉద్యోగులను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్లు తహసిల్దార్లు,

**అధికారులను ఆదేశించిన కలెక్టర్**

ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ప్రజలు, దాతలు, ప్రభుత్వం, భాగస్వామ్యం (పీ4) సర్వే బుధవారం నాటికి పూర్తి చేసేలా సచివాలయ ఉద్యోగులతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పీ4 కార్యక్రమంపై అభిప్రాయాల సేకరణపై రూపొందించిన పోస్టర్లను అన్ని సచివాలయాల వద్ద ఏర్పాటు చేసి క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలను మిగతా 3వ పేజీలో



## పట్టాభిపురం స్టేషన్ ఎస్‌హెచ్ఓగా మధుసూదన్ రావు



**గుంటూరు క్రైమ్ మెజర్ న్యూస్ :** పట్టాభిపురం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా యం. మధుసూదన్ రావు ను నియమిస్తూ సౌత్ కోస్టల్ రేంజ్ ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎస్ హెచ్ ఓ గా ఉన్న వీరేంద్రను విఆర్ కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. 2004లో ఎస్సైగా సెలెక్ట్ అయ్యి వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి 2013లో సిఐగా పదోన్నతి పొంది కొత్తపేట, మంగళగిరి రూరల్, తాడేపల్లి, చేబ్రోలు, నగరంపాలెం, గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో సిఐగా విధులు నిర్వహించి విధులు నిర్వహించిన ప్రతి చోట ప్రజల మన్ననలను పొందారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, అసాంఘిక కార్యకారపాలపై ఉక్కు పాదం మోపుతానని తెలిపారు.

## వైఎస్ జగన్ తాజా వ్యూహం

**-తక్షణ అమలుకు సజ్జల ఆదేశాలు..**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలు పూర్తవుతోంది. అదే సమయంలో గత ఎన్నికల్లో ఓటమి తర్వాత తిరిగి పుంజుకునేందుకు విపక్ష వైసీపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అయితే పార్టీ నేతలు కేసులు, అరెస్టుల భయంతో ఇళ్ల నుంచి కదలడం లేదు. ఈ నేపథ్యంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాష్ట్రవ్యాప్తంగా ఏదైనా నిరసనలకు పిలుపునిస్తుంటే స్పందన అంతంత మాత్రంగా ఉంటోంది. దీంతో వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఇవాళ పార్టీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీలు వెంటనే పూర్తి చేయాలని సజ్జల ఆదేశించారు. ఏ నియోజకవర్గంలో కూడా జాప్యం జరగకూడదన్నారు. జనరల్ సెక్రటరీలు, రీజనల్ కోఆర్డినేటర్లు, కేంద్ర కార్యాలయం నుంచి ఇంఛార్జ్‌లు అందరూ అందుబాటులో ఉంటారని, కమిటీల విషయంలో జాప్యం జరగడానికి వీల్లేదని అధినేత జగన్ చెప్పినట్లు వారికి తెలిపారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకురాలికి డాక్టరేట్




**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోమెడికల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కటికల హిమబిందు అనే అధ్యాపకురాలికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "డిజైన్ ఆఫ్ సీమాస్ ఎపీరెటీనల్ విజన్ రీస్టోరేషన్ సిస్టమ్" అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టీ.పిచ్చయ్య, బెంగళూరులోని అల్లియన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జీ.రమణమూర్తిలు సంయుక్త గైడ్‌లుగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈమె తన పరిశోధనలో భాగంగా 1 ఎస్‌సీఐ, 3 స్కోపస్ పేపర్లు, 1 జర్మన్ పేటెంట్ పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కటికల హిమబిందును వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు తినటం ఆరోగ్యకరం

### పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు

**నరసరావుపేట, మేజర్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జీరో బడ్జెట్ నేచురల్ పార్మింగ్ (ఎపిసిఎన్ఎఫ్) విధానంలో పల్నాడు జిల్లాలోని రైతులందరూ పంటలను సాగు చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ కషాయాలు, తెగుళ్ళ, పెరటి తోటల పెంపకం, పుస్తకములు పాంప్లెట్స్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఏర్పాటు చేసినటువంటి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి రసాయన పురుగుమందుల వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కషాయాలు పంటలపై పిచికారి చేసి ఉత్పత్తులను తినడం ద్వారా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పెరటి తోటలో పండించిన కూరగాయల్లో అన్ని రకాల పోషకాలు ఉంటాయని, అవి తినటం వలన కుటుంబ సభ్యులకు పోషకాలతో పాటు వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని ఖాళీగా ఉన్న అంగన్వాడి సెంటర్, స్కూల్లో, పెరటి తోటలు వేసుకో వడం వలన 365 రోజులు విషరహితంగా తీసుకోవచ్చు అని, ఆహారం తీసుకోవడం వలన బాలింతలు, గర్భవంతులు, చిన్నపిల్లల, కిషోర్ బాలికలు, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించినటువంటి ఉత్పత్తులను నేరుగా అమ్ముకోవటం వలన రైతుకు అదనపు ఆదాయం వస్తుందని, పంటలను సాగు చేసే విధానాన్ని ప్రకృతి వ్యవసాయ రైతులు కలెక్టర్ కి తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులందరూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేశారు. పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమలకుమారి మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో భాగంగా కలెక్టర్ ఆఫీస్ వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ నిర్వహించడం జరిగింది. ఈ స్టాల్ కు రైతు సాధికార సంస్థ పల్నాడు జిల్లాకు మార్కెటింగ్ టెంటు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా పల్నాడు జిల్లాలోని 28 మండలాల్లో ఎమ్మార్వో, ఎంపీడీవో, వెలుగు ఆఫీస్ ల వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, కావున ఈ చక్కటి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణప్రియ, డిఆర్ఓ మురళి, వ్యవసాయ అధికారి ఐ.మురళి, పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి, స్టేట్ ఎన్ఎఫ్ఏ మన్విత, జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మేరీ, సౌజన్య, బేబీ రాణి, యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# 5157 పెన్షన్ డివైజ్‌లను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** లబ్దిదారులకు ప్రతి నెలా ఒకటవ తారీఖున అందించే పెన్షన్ల పంపిణీకి అప్ గ్రేడ్ చేసిన 5,157 డివైజ్‌లను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తో కలసి పంపిణీ చేశారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో పెన్షన్ల పంపిణీకి అప్ గ్రేడ్ చేసిన 5,157 డివైజ్ లను సచివాలయ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అందించడం జరిగింది. వెర్షన్ ఎల్ జీరో నుండి ఎల్ వన్ కు అప్ గ్రేడ్ చేయబడిన ఈ డివైజ్ ల ద్వారా ఏప్రిల్ మొదటి తారీఖు నుండి పెన్షన్ల పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, గంగరాజు, డిఆర్ఓ షేక్. ఖాజావలి, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, డిపిఓ నాగసాయి, డిఎల్ డి ఓ వై.పి. రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ కో ఆర్డినేటర్ మోహన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న గుంటూరు బ్రాడీపేట లోని శ్రీ శారద నికేతన్ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో 229 మంది విద్యార్థులకు గాను వంద శాతం పరీక్షలకు హాజరైనారని జిల్లా విద్యా శాఖ అధికారిణి రేణుక జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా వివరించారు. పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ సూచనలు జారీ చేసారు. విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించి అందులో అందుబాటులో వుంచిన మెడిసన్‌ను పరిశీలించారు. ఎండాకాలం అయినందున అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుంచాలన్నారు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరగకుండా పర్యవేక్షిస్తూ పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రోజు జరిగిన పరీక్షల్లో 29,449 మంది విద్యార్థులకు గాను, 27,350 మంది విద్యార్థులు హాజరయ్యారు. 156 మంది విద్యార్థులు పరీక్షలకు గైరు హాజరయ్యారు. మిగిలిన విద్యార్థులు లాంగ్వేజ్ పరీక్షల మినహాయింపు పొంది వున్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో గుంటూరు పశ్చిమ మండల తహాశీల్దార్ వెంకటేశ్వర్లు , శ్రీ శారద నికేతన్ హెడ్ మాస్టర్ ఉషా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో అర్జీదారులకు భోజనం అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం తమ సమస్యల పరిష్కారానికి వినతులు అందించడానికి కలక్టరేట్‌కు వచ్చే అర్జీదారులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో భాగంగా భోజన వసతిని ఈ రోజు నుండి కల్పించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరం వద్ద అర్జీదారులకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా వారితో మాట్లాడుతూ ఎండలు అధికమవుతున్న కారణంగా ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి పిటీషన్లు అందించేందుకు వచ్చే అర్జీదారులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్షయపాత్ర ద్వారా ఆహారం, మజ్జిగ ఈ రోజు నుండి అందించడం జరుగుతున్న దన్నారు. పిటీషన్ల పరిష్కారానికి ఆడిట్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని తెలుపుతూ డివిజన్ , జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ఆడిట్ టీములు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటి ద్వారా ఎప్పటికప్పుడు పెండింగ్ పిటీషన్లను పరిష్కరించేందుకు, అలాగే పరిష్కరించిన పిటీషన్ల నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించడం జరుగుతుం దన్నారు. ఈ సోమవారం నుండి అర్జీదారులకు అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్నం పూట ఆహారాన్ని అందిస్తున్న ందుకు వారికి ధన్యవాదాలు తెలుపు తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ షేక్. ఖాజావలి, కలక్టరేట్ ఏ.ఓ పూర్ణచంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

# సెంటు భూమిలో పంట ఎండినా సహించను

▸ తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడండి
▸ అధికారులను ఆదేశించిన పల్నాడు కలెక్టర్



నరసరావుపేట, మేజర్ న్యూస్ : జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి సాగు నీరు అందని కారణంగా సెంటు భూమిలో పంట సైతం ఎండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలో రైతుల అవసరాలకు తగ్గట్టు నీరు అందేలా చూడాలన్నారు. మండల స్థాయిలో కరవు పర్యవేక్షణ సెల్ ప్రారంభించాలన్నారు. పంచాయతీ నిధులతో గ్రామాల్లో తాగు నీటి సరఫరా చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సందర్శకులకు తాగు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సర్వేలు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీ-4 సర్వే 95 శాతం, వర్క్ ఫ్రం హోం 45 శాతం పూర్తయ్యాయన్నారు. జిల్లా ప్రజల చేత అభివృద్ధికి సూచనలు చేసే పీ-4 కన్సల్టెన్సీ సర్వేలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు. మార్చి నెలాఖరు లోగా రైతు రిజిస్ట్రేషన్లు 60 శాతం పూర్తి చేయాలన్నారు. ఈ నెలలో రెండు దఫాలుగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నామని తెలిపారు. మార్చి 19-22 వరకూ మరియు 25-28 వరకూ మొత్తం 8 రోజుల పాటూ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ఈ క్యాంపుల ద్వారా జిల్లాలోని 20,000 మంది బాలలకు ఆధార్ నమోదు చేపట్టాలన్నారు. ఫారం పాండ్ల పథకంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 3 ఫారం పాండ్లు ప్రారంభించేలా చూడాలన్నారు. ప్రతి ఫారం పాండుకి 20 మంది కూలీలకు చొప్పున ఉపాధి కల్పించాలన్నారు. మార్చి నెలాఖరు నాటికి జిల్లాలో వంద రోజుల ఉపాధి హామీ పని పూర్తి చేసుకున్న కుటుంబాల సంఖ్య 20,000 దాటాలన్నారు. సగటున ఉపాధి కూలీ రూ. 290 నుంచి రూ. 300 మధ్య అందించేలా పనులు చేపట్టాలన్నారు. రహదారులకు ఇరువైపులా చెత్త కనబడితే సంబంధిత పంచాయతీ సెక్రటరీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హరిత రాయబారులు వారానికి మూడు రోజులు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించాలన్నారు. మార్చి నెలాఖరు నాటికి అన్ని గ్రామాల్లో వంద శాతం పన్ను సేకరించాలని ఆదేశించారు. పేదల ఇళ్ల నిర్మాణాల కోసం ఆర్థిక సహాయం పెంపు విషయంపై లబ్ధిదారులకు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు అవగాహన కల్పించాలన్నారు. నూతన ఇళ్ల రిజిస్ట్రేషన్ కోసం మార్చి నాటికి భూ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లేని అర్హులైన లబ్ధిదారులకు పొసెషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలన్నారు. పప్పు శనగ కొనుగోలు కోసం రైతుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, సీపీఓ జి.శ్రీనివాస్, డీపీవో విజయ భాస్కర్ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వెంకట్ రెడ్డి, డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి, హౌసింగ్ పీడీ వేణుగోపాల రావు, జిల్లా వ్యవసాయ అధికారి మురళి, పశు సంవర్ధక అధికారి కాంతారావు, జిల్లా ఉద్యాన అధికారి రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టలేదని అక్కడ వున్న ఏపీఓఎస్ ఎస్ చీఫ్ సూపరింటెండెంటుని అడగ్గా వారు తల్లిదండ్రులకు దురుసుగా సమాధానం చెప్పటం పట్ల వారిని చీఫ్ సూపరింటెండెంట్ విధుల నుండి తొలగించి వారి నుండి సంజాయిషీ కోరడమైనది. అలాగే తెనాలిలోని యన్.యస్.యస్.యం. పురపాలక ఉన్నత పాఠశాల (54115), ఐతానగర్ నందు 70 మార్కుల తెలుగు కాంపోజిట్ కోర్స్ (03 టి) బదులుగా 100 మార్కుల తెలుగు ప్రశ్నాపత్రం (01 టి) ఒక విద్యార్థికి ఇచ్చిన ఇన్విజిలేటర్ ను సస్పెండ్ చేసినట్లు పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్లను అభియోగాలు నమోదు చేయుచూ సంజాయిషీ కోరినట్లు, విద్యార్థికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సరైన చర్యలు తీసుకున్నట్లు సి.వి.రేణుక తెలిపారు.

## కరుణకు ప్రతీక రంజాన్ : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : కరుణకు ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఎదుట వారికి సాయం చేయాలని, వారి కష్టాల్లో పాలుపంచుకోవాలని ఖురాన్ గ్రంథం చెబుతుందని వివరించారు. దేవుని చూపిన మార్గంలో నడుస్తూ, అల్లాహ్ బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు మానవత్వం దయ, కరుణతో దేవుని అనుగ్రహం పొందవచ్చని చెప్పారు.

# డ్వాక్రా లోన్ నగదు లీడర్లు కాజేశారు

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాది తల్లికి తెలియకుండా మోసం చేసి లోన్ ఇచ్చిన బ్యాంకు మేనేజర్ మీద మరియు డ్వాక్రా గ్రూపు లీడర్ల మీద చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశారు. పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామస్తుడు అయిన భోగిరెడ్డి వెంకటరెడ్డి 2019వ సంవత్సరంలో పిడుగురాళ్లలోని లెనిన్ నగర్ కు చెందిన కందరపు నాగ శైలజ అను ఆమెను కులాంతర వివాహం చేసుకున్నట్లు, వివాహం అనంతరం వారికి ఇద్దరు మగ పిల్లలు సంతానం కలిగినట్లు, పిడుగురాళ్ల లెనిన్ నగర్ కు చెందిన పొట్టూరి కళ్యాణ్ అను అతను ఫిర్యాదు భార్యకు మాయమాటలు చెప్పి లొంగ తీసుకొని ఫిబ్రవరి 1 వ తేదీన ఫిర్యాది భార్యను మరియు వారి చిన్న బాబును తీసుకువెళ్లినట్లు, వెళుతూ వెళుతూ ఫిర్యాదు బైక్ మరియు బైక్ లో ఉన్న పుస్తకాలు, ఇంట్లో నుండి సుమారు రూ.90,000లు , 5 శవర్ల బంగారం తీసుకుని వెళ్లినందుకుగాను తనకు తగిన న్యాయం చేయవలసిందిగా ఫిర్యాదు చేశారు. గురజాల మండలం పల్లెగుంత గ్రామానికి చెందిన పేరుపోగు సాగర్ మరియు బండారుపల్లి వెంకటేశ్వర్లు గత ఐదు సంవత్సరాల నుండి పొలంలో కూలీలను మరియు సరుకులను తోలే విషయం లో అతని ఎరువుల కొట్టులో ఎరువులు అప్పుగా తీసుకొని ఇవ్వడం ద్వారా పరిచయం ఏర్పడినట్లు, అయితే కూలీల డబ్బులు లెక్క విషయంలో ఫిర్యాదుకి మరియు బండారుపల్లి వెంకటేశ్వర్లు తగాదాలు రావడం వలన సదరు బండారుపల్లి వెంకటేశ్వర్లు కోపంతో కక్ష పెంచుకొని నోటికి వచ్చినట్లు బూతులు తిట్టి, కులం పేరుతో దూషించి కొట్టగా తల మీద మరియు ఎడమ కంటి పైన రక్త గాయాలు అయినట్లు అంతట కటికల రాజు పేరుపోగు ఏసుదాసు అడ్డు వచ్చి బతిమిలాడి అక్కడి నుండి ఫిర్యాదును పంపగా గురజాల ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స చేయించుకున్నట్లు కావున సదరు బండారుపల్లి వెంకటేశ్వర్లు ను పిలిపించి ఫిర్యాదుకి ప్రాణ రక్షణ కల్పించవలసిందిగా ఫిర్యాదు చేశారు. సత్తెనపల్లి మండలం వడ్డేపల్లి కు చెందిన కడియాల నీలిమ దేవి 2018 వ సంవత్సరంలో కడియాల హరికృష్ణ అను అతనితో వివాహం అయినట్లు, వివాహం జరిగిన ఆరు నెలల నుండి ఫిర్యాదు భర్త మద్యం తాగి ఇంటికి రాకుండా ఉంటున్నట్లు, 2008వ సంవత్సరంలో ఫిర్యాదు తండ్రి చనిపోగా ఆమె తల్లి రెండవ వివాహం చేసుకున్నట్లు, ఆ సమయంలో తన తండ్రి ఫిర్యాదు పేరు మీద కొంత డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేయగా ఫిర్యాదు అత్త మరియు అల్లుడు అయిన తన్నీరు శ్రీనివాస రావు, తన్నీరు రమ్య, నందిగం పుష్పి, నందిగం అనిత అనువారు హింసించి ఆ డబ్బులు తీసుకొని ఇంకా అదనపు కట్నం కావాలని ఇబ్బందులు పెడుతున్నట్లు, తన భర్త లేని సమయంలో ఫిర్యాదు అత్త కొట్టడంతో గర్భాన్ని కోల్పోయినట్లు కావున సదరు వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనవలసిందిగా ఫిర్యాదు చేశారు. సత్తెనపల్లి నాగన్నకుంట కు చెందిన రంగిశెట్టి మల్లేశ్వరి అను ఆమె తన మనవడు అయిన ప్రవీణ్ కుమార్ అను అతనికి ఆరోగ్యం సరిగా లేనందువలన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి పట్టణానికి చెందిన షేక్ బాజీవలి అను అతని వద్ద ఇంటి స్థలం కాగితాలు పెట్టి నాలుగు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నట్లు, గత మూడు సంవత్సరాల నుండి ఏ నెలకు ఆ నెల వడ్డీ కడుతున్నట్లు, అయినను కూడా బాజీవలి భార్య అయిన షేక్ రోజా ఇంటి వద్దకు వచ్చి ఇల్లు ఖాళీ చేయమని లేకపోతే రౌడీలను పెట్టి కొట్టిస్తాను అని బెదిరిస్తుంది. వారి డబ్బులు వారికి ఇస్తాము అన్నా కూడా డబ్బులు తీసుకోకుండా ఇల్లు ఖాళీ చేయమని ఫోన్లు చేసి ఇబ్బంది పెడుతున్నట్లు ఫిర్యాదు చేశారు. మాచర్ల మండలం బెల్లంకొండ వారి పాలెం కు చెందిన పత్తిపాటి చాముండేశ్వరి తండ్రి అయిన పత్తిపాటి చెన్నయ్య ఐదు సంవత్సరాల క్రితం ఫిర్యాది అక్కకు వివాహం చేసినట్లు, ఇప్పుడు ఫిర్యాది తండ్రి వేరే వారితో అక్రమ సంబంధం పెట్టుకొని తనకు పెళ్లి సంబంధాలు వస్తున్నా పెళ్లి చేయకుండా నువ్వు నాకు పుట్టలేదు నేను నీకు పెళ్లి చేయను అని మానసికంగా హింసిస్తున్నట్లు దానికి గాను ఫిర్యాదు చేశారు.

## ప్రభుత్వం నిర్వహించే సర్వేలను తక్షణమే పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 25 తేదీ నాటికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వేను వేగవంతం చేసి మార్చి 19 తేది నాటికి పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న సిటిజన్ ఈకేవైసీ, హౌస్ ఇమేజ్ జీయో కోఆర్డినేట్ క్యాప్చర్, మిస్సింగ్ సిటిజన్, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వేను నిర్దేశించిన సమయానికి నూరు శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్, గ్రామీణ్ లే అవుట్ లలో ఇళ్ళ నిర్మాణాలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు వేగవంతం చేసేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇళ్ళు నిర్మించుకుంటున్న బీసీ, ఎస్సీ లకు అదనంగా రూ.50,000, ఎస్టీలకు రూ.75,000 అందిస్తున్నందున లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. పీఎంఏవై లో నూతన గృహాల నిర్మాణం మంజూరుకు డిమాండ్ సర్వేలో గుర్తించిన లబ్ధిదారులకు సంబంధించి అవసరమైన ధృవపత్రాలు మార్చి 31 నాటికి హౌసింగ్ వెబ్ సైట్ లో అప్లోడ్ చేయించాలన్నారు. బీసీల స్వయం ఉపాధి రుణాలకు సంబంధించి ఓబీఎంఎస్ లో నమోదైన లబ్ధిదారుల దరఖాస్తులను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు వెరిఫికేషన్ చేసి అప్రూవల్ కు పంపించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనిదినాలు పెంపుదల చేసేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మంజూరు చేసిన పశువుల పాకల నిర్మాణాలను మార్చి 31 నాటికి నూరు శాతం పూర్తి చేసి బిల్లులు అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంట కుంటలు, సోప్ పిట్స్ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ వి జ్యోతిబసు, హౌసింగ్ పీడీ ప్రసాద్, డీపీఓ సాయి కుమార్, డ్వామా పీడీ శంకర్, సీపీఓ శేషశ్రీ, పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మీ , జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. నర్సింహారావు, జిల్లా భూగర్భజలవనరుల శాఖ డీడీ వందనం, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి భారీ గ్రాంట్ ఇస్తారా ?

(మొదటి పేజీ తరువాయి)

తన బడ్జెట్ లో ఆరేడు వేల కోట్ల రూపాయలు దాకా కేటాయించింది. వీటితో అమరావతి రాజధాని పనులు వేగంగా మొదలవుతాయని అంటున్నారు. ఒక నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకుని అమరావతి రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వం చురుకుగా అడుగులు వేస్తోంది. 2028 నాటికి తొలి దశను పూర్తి చేయాలని గట్టి సంకల్పంతో ఉంది. అయితే అమరావతి రాజధానికి ప్రధాని హెూదాలో నరేంద్ర మోడీ ఇప్పటికి పదేళ్ళ క్రితం 2015 అక్టోబర్ 22న వచ్చారు. శంకుస్థాపన చేశారు. ఆ రోజున విజయదశమి కూడా. దాంతో విజయవంతంగా రాజధాని పూర్తి అవుతుంది అని అంతా అనుకున్నారు. కానీ పెద్దగా ఏమీ కాకుండానే 2019లో టీడీపీ గద్దె దిగాల్సి వచ్చింది. ఇక అమరావతి రాజధాని విషయంలో టీడీపీ బిగ్ కాన్వాస్ మీద డిజైన్లు వేస్తోంది. అది లక్షల కోట్ల వ్యవహారంగా ఉంది అని అంటున్నారు. కేంద్రం అయితే తాము ఇవ్వాల్సింది ఎంతో అది మాత్రమే ఇస్తున్నామని అంటోంది. 2015 నుంచి 2019 మధ్యలో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం ఇచ్చింది గ్రాంట్ గా చూస్తే 2,500 కోట్ల రూపాయలు. వీటితో అసెంబ్లీ, హైకోర్టు సెక్రటేరియట్ ని నిర్మించుకోవాలని కేంద్రం ఇచ్చింది. ఇక ఈసారి మరో 1500 కోట్ల దాకా గ్రాంట్ గా ఇస్తున్నారని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి.

అంటే టోటల్ గా కేంద్రం నాలుగు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఇస్తున్నాయని అర్థం అవుతోంది అని అంటున్నారు. కానీ అమరావతి రాజధాని పరిపూర్తికి లక్షల కోట్లు ఖర్చు అవుతున్న వేళ ఈ నిధులు ఏ మాత్రం అన్న చర్చ కూడా ఉంది. ఏపీకి రాజధాని లేకుండా విడగొట్టారు. అందువల్ల కేంద్రమే మంచి రాజధాని కట్టించి ఇవ్వాలి. విభజన హామీలలో కూడా అలాగే ఉంది. ఇక బీహార్ నుంచి జార?ండ్ విడిపోయినపుడు కానీ ఉత్తరప్రదేశ్ నుంచి ఉత్తరాఖండ్ వేరు అయినపుడు కానీ మధ్యప్రదేశ్ నుంచి చత్తీస్ ఘడ్ విడిపోయినపుడు కానీ కేంద్రమే కొత్త రాజధానులకు నిధులు ఇచ్చి నిర్మాణం చేసింది. ఏపీ విషయంలో భారీగా ఎందుకు గ్రాంట్ ఇవ్వడు అన్న చర్చ ఉంది. అదే సమయంలో ఏపీ ప్రభుత్వం కూడా అప్పులు ఇస్తే చాలు అన్నట్లుగా వ్యవహరించడం కూడా అంతా ఆలోచిస్తున్నారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్షియల్ క్యాపిటల్ అని అంటున్నారు. కానీ తెస్తున్న అప్పులు వాటికి అయ్యే వడ్డీలు తడిసి మోపెడు అవుతాయన్న ఆందోళన అయితే ఉంది. అదే సమయంలో అమరావతిలో మిగులు భూములు ఒక నాలుగు వేల వరకూ ఉంటాయని వాటిని అమ్మి అన్ని అప్పులు తీర్చేస్తామని చెబుతున్నారు. కానీ ఈ వడ్డీలకు ఆ భూముల పెరిగిన రేట్లకు బ్యాలెన్స్ అయితే ఓకే కానీ అలా కాకుండా తేడా వస్తే మాత్రం భవిష్యత్తు తరాల మీద అమరావతి రాజధాని అప్పుల భారం పెద్ద ఎత్తున పేరుకుపోతుందని అంటున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో కేంద్రం మీద ఒత్తిడి బాగా పెట్టి కనీసంగా పాతిక వేల కోట్లు అయినా అమరావతి రాజధాని కోసం కూటమి ప్రభుత్వం అడిగితే బాగుంటుంది అని అంటున్నారు. అప్పులు అంటే ఎప్పటికి అయినా తిప్పలే కాబట్టి కేంద్రం ఏపీ పరిస్థితి చూసి ఉదారంగా గ్రాంట్లు ఇస్తేనే ఏపీ బతికి బట్టకడుతుందని అంటున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏపీ ఎంపీల మీద ఆధారపడిన ఈ నేపథ్యంలో మోడీ ఏప్రిల్ 15న అమరావతికి వచ్చేటపుడు భారీ గ్రాంట్లు రాజధాని కోసం ఇస్తామని ప్రకటించేలా చూడాలని కోరుతున్నారు.

# అన్న క్యాంటీన్ పేదలకు ఓ వరం



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు పేదలకు వరం అని టీడీపీ సీనియర్ నేత కొల్లి బ్రహ్మయ్య అన్నారు. సోమవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదేశాలు మేరకు పట్టణంలోని కోడెల శివప్రసాద్ స్టేడియం, మార్కెట్ సెంటర్ల వద్ద ఉన్న అన్న క్యాంటీన్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాంటీన్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా సిద్ధం చేసిన ఆహార పదార్థాలను రుచి చూశారు. పలు రకాల పనులపై మారుమూల ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే నిరుపేదలకు అన్న క్యాంటీన్లలో తక్కువ ఖర్చుతో భోజనాలు అందించడమే లక్ష్యంగా వీటిని పునఃప్రారంభం జరిగిందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పసుపు రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలి



**తెనాలి, మేజర్ న్యూస్**

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు కనీసం ఏప్రిల్ మొదటి వారంలోనైనా పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ పసుపు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్ రావు డిమాండ్ చేశారు. సమస్యపై సోమవారం రైతు సంఘం, పసుపు రైతుల సంఘం నాయకులు సబ్ కలెక్టర్ సంజనా సింహను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ గతఏడేది జనవరి 19న శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్నిప్రమాదంలో పసుపు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అయితే రైతు సంఘం పోరాట ఫలితంగా రైతులకు క్వింటాల్కు రూ.7వేలు చొప్పున పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం ఒప్పుకుందని, దాని పురోగతిపై సబ్ కలెక్టర్ ను కలిసినట్లు చెప్పారు. పసుపు రైతులకు 296 మందికి రూ.15 కోట్లు భీమా మంజూరయిందని, మరో 173 మంది రైతులు, ట్రేడర్ల పరిస్థితిపై త్వరలో క్లారిటీ రానుందని సబ్ కలెక్టర్ చెప్పారన్నారు. కోల్డ్ స్టోరేజ్ కి సంబంధించి కొంత సరుకు ప్రమాదంలో దగ్ధమైందని, దానికి సంబంధించి పరిహారం, బిల్డింగ్ ఫండ్ కు సంబంధించి పరిహారంపై కూడా క్లారిటీ రావాల్సి ఉందని చెప్పారని, ఏదైనా ఏప్రిల్ మొదటి వారంలోగా రైతులకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బాపట్ల జిల్లా రైతు సంఘం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రభుత్వంతో చర్చలు జరిగినప్పుడు క్వింటాల్ కు రూ. 7వేలు రూపాయలు ధర అంగీకారం కాకపోయినా, సమస్య త్వరితగతిన పరిష్కారం అవుతుందని ధోరణిలో ఒప్పుకున్నట్లు చెప్పారు. ఇప్పటికీ పరిహారం చెల్లింపులో జాప్యాన్ని ప్రశ్నించారు. పసుపు రైతుల సంఘం సభ్యులు ములకా శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది జనవరి 19న అగ్ని ప్రమాదం ద్వారా పసుపు రైతులు నష్టపోగా, తదుపరి వచ్చిన వరదల కారణంగా మరింత అప్పులలో కూరుకుపోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిహారం చెల్లింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పసుపు రైతు సంఘం నాయకులు, రైతు సంఘం నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎంటీఎంసీలో స్వచ్ఛ - మంగళగిరి పేరిట ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరిలో ప్రారంభించిన కమిషనర్ అలీం బాషా**

**ఈ కార్యక్రమం ద్వారా 30 రోజుల పాటు అన్ని సచివాల యాల పరిధిలో పూర్తి స్థాయిలో చెత్త తొలగింపు**

**ప్రతి ఇంటింటికి వెళ్ళి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించనున్న నగరపాలక సిబ్బంది**



**మంగళగిరి మేజర్ న్యూస్ :**

మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ను చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ స్వచ్ఛ-మంగళగిరి పేరిట ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నగరపాలక సంస్థ కమిషనర్ షేక్ అలీం బాషా సోమవారం ఉదయం మంగళగిరి పట్టణం లోని కొత్తపేటలో అధికారులు, స్థానిక నాయకులతో కలిసి స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి స్వచ్ఛ-మంగళగిరి ప్రాముఖ్యత గురించి వివరించారు. పారిశుద్ధ్యంపై ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. స్వచ్ఛ-మంగళగిరిపై సిబ్బంది, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. కాల్వల్లో చెత్తను వేయవద్దని, ప్లాస్టిక్ సంచులు వాడవద్దని, తడి,పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలని కోరారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య కార్మికుల పనితీరు, డ్రైన్లలో పూడిక తీత పనులు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చెత్త బండి ప్రతి రోజూ వస్తుందా అని ఆరా తీశారు. ఏదైన సమస్య ఉంటే 08645-295192, 7093912653 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీం బాషా మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నెల రోజుల పాటు 65 సచివాలయాల పరిధిలో స్పెషల్ డ్రైవ్ ద్వారా చెత్తను తొలగించడంతో ప్రతి ఇంటికి వెళ్లి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. 30 రోజు పాటు అన్ని వార్డులలో పూర్తి స్థాయిలో చెత్తను తొలగించడం జరుగుతుందన్నారు. ప్రజలు ప్లాస్టిక్ సంచులు వాడకుండా జనపనార సంచులు, గడ్డి సంచులు, కాగితపు సంచులు ఉపయోగించాలన్నారు. స్వచ్ఛ మంగళగిరి కోసం 75 మంది పారిశుద్ధ్య కార్మికులను అదనంగా తీసుకున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ సూచనలతో ఎంటీఎంసీని 100% చెత్తరహిత నగరంగా రూపుదిద్దామని పిలుపునిచ్చారు. అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె. శకుంతల, సెక్రటరీ ఎం దివ్య కుమారి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్, అసిస్టెంట్ ఇంజనీరు ప్రసన్న జ్యోతి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సుస్మిత, శానిటరీ ఇన్స్పెక్టర్ తోకల శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్లు మోహన్, ఆర్ విందు, పర్యావరణ, పారిశుద్ధ్య కార్యదర్శులు డి. రాజశేఖర్, డి. రాఘవేంద్ర, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్, నగరపాలక సంస్థ కార్యాలయ సిబ్బంది, మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 2వ వార్డు మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర, వార్డు అధ్యక్ష కార్యదర్శులు సాయినాథం శ్రీనివాసరావు, సుఖమంచి గిరి, పోలూరి బుజ్జి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు, నాయకులు షేక్ హుస్సేన్ (కొత్తపేట), కోరుమట్ల రాజా తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి మహానాడులో స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడేపల్లి మణిపాల్ హాస్పటల్ నుంచి మహానాడు వరకు ర్యాలీ చేపట్టారు. రోడ్లు వెంబడి, ఖాళీ ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించారు. స్వచ్ఛత కోసం తోడ్పాటునందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, తాడే పల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, దారదాసు, అద్దంకి మురళి కేళి, వెంకటేశ్వరావు, ఇట్టా భాస్కర్, గొర్ల వేణుగోపాల్ రెడ్డి, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, అన్నం కుసుమ, కె అంజిరెడ్డి, కె వెంకటరావు, సంక్రాంతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్**

పట్టణంలోని 5వ వార్డు పరిధిలో పంతులుగారు మిల్లు వద్ద బైక్ ను ఢీ కొన్న లారీ ఈ ఘటనలో బైకర్ మృతి చెందారు. ఎస్సై మోహన్ చెప్పిన వివ రాలు ప్రకారం రెంటచింతల గ్రామానికి చెందిన మక్కెన శివతేజ వయసు సుమారు 30 సంవత్సరాలు పేరేచర్ల నుండి పిడుగురాళ్ల వస్తున్న లారీ ని ఓవర్ టెక్ చేయబోయి లారీ తగిలి రోడ్డుపై పడి అక్కడక్కడ చనిపోయారనీ, ఎస్సై మోహన్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి మృతదేహాన్ని పోస్టు పోస్టు మార్టం నిమిత్తం గురజాల తరలించి, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రసవత్తరంగా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలు

**ప్రెసిడెంట్ గా పోటీ పడుతున్న రెండు వర్గాలకు చెందిన ఇద్దరు న్యాయవాదులు**

**ఎండకు మించి కాక రేపుతున్న బార్ ఎన్నికలు ఎత్తులు, పై ఎత్తులతో ప్రచారం**





**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

సత్తెనపల్లి న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. అధ్యక్ష పదవికి రెండు వర్గాలకు చెందిన ఇద్దరు న్యాయవాదులు పోటీ పడుతున్నారు. ఎవరికి వారిగా తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకే రోజు గంటల వ్యవధిలో పోట పోటీగా నామినేషన్ దాఖలు చేశారు. ఒక వర్గం తరపున చిలక చంద్రశేఖర్ పౌర హక్కుల సంఘం నాయకులు అధ్యక్ష పదవి పోటీలో ఉండగా, మరో వర్గం తరపున గంగూరి అజయ్ కుమార్ టిడిపి లీగల్ సెల్ మెంబర్ పోటీ పడుతున్నారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు, టిడిపి లీగల్ సెల్ మెంబర్ పోటీ పడటం, ఒకరు అధికార పార్టీకి చెందినవారు కావడం మరొకరు పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు కావడంతో ఈ ఎన్నికలు హాట్ టాపిక్ గా మారాయి. రాజకీయ పార్టీలను మించి సరికొత్త సమీకరణాల్లో పోటీలకు సిద్ధమవుతున్నారు ఇద్దరు న్యాయవాదులు. ఓటర్లను తమ ఓట్లుగా మార్చుకునేందుకు ఎవరి స్థాయిలో వారు శక్తి వంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికలలో ఎవరు విజేతగా నిలుస్తారో తెలుసుకోవాలంటే ఈ నెల 27 వరకు వేచి చూడాల్సిందే.

## బాల్య వివాహాలను అరికడదాం నీడ్స్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా నరసరావుపేట,న్యూ ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ (నీడ్స్) ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్య వివాహాలను అరికట్టే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. నీడ్స్ సొసైటీ ముఖ్య ఉద్దేశం1. బాల్య వివాహం అరికట్టడం 2. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడం 3.పిల్లల అక్రమ రవాణా పిల్లల్ని పనులకు పంపించటం వంటి కార్యక్రమాలను నిర్మూలించే విధంగా ఈ సొసైటీ పని చేస్తుందని,అందులో భాగంగా ఈరోజు బాల్య వివాహాలను అరికట్టే విధంగా దేవాలయాలు, చర్చిలు, మసీదులు, లో ఉండేటువంటి పెద్దలకు బాల్య వివాహాల చేయటం వల్ల చట్టపరంగా లక్ష రూపాయలు జరిమానా మరియు రెండు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని వాళ్ళకి తెలియజేసి దానివల్ల జరిగేటువంటి నష్టం చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల పుట్టబోయే పిల్లలకు పోషకాహార లోపం వలన మానసిక ఎదుగుదల లేకపోవడం అనారోగ్యం పాలవటం వంటి అవ లక్షణాలను వాళ్లకి వివరించే విధంగా డి ఆర్ ఓ ఏక మురళి చేతుల మీదుగా ఈరోజు పోస్టర్ రిలీజ్ చేయడం జరిగిందని నీడ్స్ డైరెక్టర్ కె ప్రేమానందం అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవికుమార్, కమ్యూనిటీ సోషల్ వర్కర్ ప్రేమ్ కుమార్, భాను బాజీ బాబు ,సాగర్ బాబు, పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:**

మానవతా దృక్పథంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలని, మహిళలకు, వృద్ధుల సంబంధించిన ఫిర్యాదుల పట్ల శ్రద్ధ వహించి, చట్ట పరిధిలో వారి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పోలీస్ అధికారులు తెలిపారు. సోమవారం ఎస్పీ ఆదేశాలు మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదు దారుల నుండి కుటుంబ సమస్యలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక లావాదేవీలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన కేసులకు సంబంధించి ఫిర్యాదులు అందగా, వాటిని చట్ట పరిధిలో పరిష్కరించమని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు దారులకు వారి సమస్యలను అర్జీలుగా రాసి, వారికి కార్యాల సిబ్బంది సహకరించినట్టు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి .వి.రమణమూర్తి కె .సుప్రజ, ఏ.హనుమంతు, ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ సి సి ఎస్ డీఎస్పీ శివాజీ రాజు పి జి ఆర్ ఎస్ సీఐ శ్రీనివాసరావు,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీపీ స్కూలు నందు 90 మందికి థైరాయిడ్ వ్యాధి పరీక్షలు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

జాతీయ అయోడిన్ లోపాల రుగ్మతల నిర్మూలన కార్యక్రమములో భాగంగా ది.17/3/2025న సోమవారం కారాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులైన కె వి నాగిరెడ్డి, కెవి ప్రవీణ్ రెడ్డి కారాలపాడు గ్రామంలో ఎంపిపి స్కూల్ నందు %డ% ఎం. పి. పి ఉర్దూ స్కూల్ నందు 6 నుండి 12 సం లోపు పిల్లలకు 90 మందికి థైరాయిడ్ వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనుమానిత పిల్లలకు సాల్ట్ శాంపిల్స్, యూరిన్ సాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తం జిల్లా మెడికల్ లేబరెటేరికి పంపించడమైనది. పిల్లల్లకు థైరాయిడ్ వ్యాధిపై అవగాహన కల్పించి అవి రా కుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సూపవైజర్స్, హెల్త్ అసిస్టెంట్స్, ఏ ఎన్ ఎమ్, ఆశ వర్కర్స్, స్కూలు టీచర్స్ పాల్గొనడమైనది.

### పటిష్ట బందోబస్తు లో 10వ తరగతి పరీక్షకు 325 మంది హాజరు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ల పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పురస్కరించుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులకు తనిఖీలు నిర్వహించి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని జిరాక్స్ షాపులను మూసి వేయించారు. మాస్ కాఫీయింగ్ జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ( ఏ) సెంటర్ లో 181కి గానూ 180 మంది విద్యార్థులు హాజరైనారు. (బి) సెంటర్లో 149 మందికి గాను 146 మంది హజర్ అయినారు. మొత్తం 4 మంది హాజరు కాలేదు. 325 మంది పెల్లిరోజు పరీక్షలు వ్రాశారు.

## మంగళగిరి చిరు వ్యాపారులకు తోపుడు బళ్లు, కార్మికుడికి ప్లాట్ ఫామ్ రిక్షా పంపిణీ

**మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నాలుగురికి తోపుడు బళ్లు, ఒక్కరికి ప్లాట్ ఫామ్ రిక్షా అందజేత**

**స్థానిక నాయకులతో తోపుడు బళ్లు, ప్లాట్ ఫామ్ రిక్షా అందజేయించిన మంత్రి నారా లోకేష్**

**మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు చేస్తూ అండగా ఉంటున్నారని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థ సారథి అన్నారు. మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో మంగళగిరి పట్టణంలోని 27వ వార్డుకు చెందిన సనంగుల పెదకొండయ్య, బాలాజీ నగర్ కు చెందిన దండిగిరి వెంకటరత్నకు తోపుడు బళ్లు, 24వ వార్డుకు చెందిన కర్నాటి నాగేశ్వరరావుకు ప్లాట్ ఫామ్ రిక్షా అందజేశారు. మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన షేక్ అల్లా బక్షు, రాయపాటి దామయంతికి తోపుడు బళ్లు పంపిణీ చేశారు. అద్దె బళ్ళు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నామని, తమకు బండ్లు అందజేయాలని చిరువ్యాపారులు, రిక్షా కార్మికుడు మంత్రి నారా లోకేష్ ని కోరగా స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతుల మీదుగా తోపుడు బండ్లు, ప్లాట్ ఫామ్ రిక్షా అందజేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తోట పార్థసారథి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఎందరో కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. వివిధ రకాల ఉపాధి కోసం మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ అందించిన తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, ప్లాట్ ఫామ్ రిక్షాలు, ఇస్త్రీ బండ్లు, కూరగాయల బండ్లు ఆయా కుటుంబాల జీవనోపాధికి ఎంతగానో దోహదపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 10వ వార్డు అధ్యక్షులు కౌతరపు శ్రీనివాసరావు, 24 వ వార్డు అధ్యక్షులు గంజి చంద్రశేఖర్ రావు, నవులూరు గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, వంగర హనుమాన్, ఊట్ల శ్రీమన్నారాయణ, కొల్లి వెంకట్రావు, కొత్త శ్రీనివాసరావు, ఆకునూరి ఉమామహేశ్వరరావు, దామర్ల చంద్ర, మంద్రు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

**పల్నాడు మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధ్య విభాగంలో 4 ఏళ్ళుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న 54 మంది కార్మికులకు వేతనాలు సక్రమంగా అమలు కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పల్నాడు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ అన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. సిలార్ మసూద్ మాట్లాడుతూ కార్మికుల పేర్లు ఆప్కాస్ లో చేరినప్పటికీ అరకొర వేతనాలే ఇస్తున్నారని విధుల్లో చేరిన 14 నెలలకు మొదటిసారి వేతనాలు ఇచ్చారని పిఎఫ్, ఈ.ఎస్.ఐ లు మినహాయించి కార్డు ఇవ్వలేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులతో పాటు రూ 21 వేలు ఇవ్వాల్సి ఉండగా 4 ఏళ్ల కాలంలో 4 నెలలు మాత్రమే రూ 10 వేలు వచ్చాయన్నారు. ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్సోర్సింగ్ కార్మికులతో పాటు సమాన వేతనాలు ఇవ్వాల్సి ఉండగా ఇందుకు విరుద్ధంగా నెలకో విధంగా రూ 3 , 5, 6 వేలు ఒక్కో నెల ఒక్కోలా వేతనాలు ఇస్తున్నారన్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేశారన్నారు. రెగ్యులర్ కార్మికు లతో పాటు రూ 21 వేలు, కొబ్బరి నూనె,చెప్పులు, సబ్బులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీను దేవదానం సమాధానం ఇంద్రయ్య వీరయ్య మల్లీశ్వరి వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 100 మంది వికలాంగులకు ఐదు కేజీల రైసు, కూరగాయలు పంపిణీ




పిడుగురాళ్ల మేజర్ న్యూస్:

ది హెల్ప్ టు హొమ్ హొప్లేస్ రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల, జానపాడు, కామేపల్లి, గుత్తికొండ, కొత్తపాలెం ఈ ఐదు గ్రామాలలో ఉన్నటువంటి 100 మంది వికలాంగులకు ఒక్కొక్కరికి ఐదు కేజీల రైస్, కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ది హెల్ ప్ టు హెూ ప్లేస్ రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె రవికుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 9 మంది గంజాయి ముఠా అరెస్ట్

**కాలేజీ యువకులు విద్యార్థులు టార్గెట్గా గంజాయి విక్రయం**

**సుమారుగా రెండు కిలోల గంజాయి స్వాధీనం**

**గంజాయి మీద ఉక్కుపాదం మోపుతున్న మంగళగిరి గ్రామీణ పోలీసులు**

**మంగళగిరి గ్రామీణ సిఐ శ్రీనివాసరావు**



మంగళగిరి మేజర్ న్యూస్: గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరసగా మూడు కేసులు నమోదు అయితే పీడీ యక్ట్లు నమోదు చేయడం జరుగుతుందని మంగళగిరి గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్లు హెచ్చరించారు. మంగళగిరి మండల పరిధిలో 9 మంది గంజాయి విక్రయిస్తున్న ముఠా సభ్యులను మంగళగిరి గ్రామీణ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళగిరి మండలం కాజా గ్రామానికి చెందిన యువకులు గత కొంతకాలంగా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందిన మేరకు పోలీసులు టీములుగా ఏర్పడి కాజా గ్రామంలో నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కాజా గ్రామ పరిధిలోని నంబూరు కెనాల్ వద్ద యువకులు గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ , పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని యువకులను అదుపులోకి తీసుకున్నారని ఆయన తెలిపారు. పదిమంది యువకులలో ఒక యువకుడు పరారవ్వగా 9 మందిని స్టేషన్కు తరలించి వారి వద్ద నుంచి సుమారుగా 95 వేల విలువ కలిగిన ఒక కేజీ 900 గ్రాముల గంజాయిని, ఒక స్కూటీని స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని ఇచ్చాపురం కొండ ప్రాంతాలకు వెళ్లి అక్కడ నుంచి చిలకలపూడి భాను ప్రసాద్ అనే వ్యక్తి గంజాయిని తీసుకువచ్చి చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి చుట్టుపక్కల ప్రాంతాలలో 20 గ్రాముల బరువున్న ప్యాకెట్ను అమ్ముతున్నాడని ఆయన తెలియజేశారు. ఒక ముఠాగా ఏర్పడి గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరి లో కొంతమంది పై చట్టంలో కొన్ని కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. యువకులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తులో డి శ్యామ్, సిహెచ్ శేఖర్ బాబు, చలమారావు, సాగర్ బాబు, రాము, వేమన్న కుమార్, సురేష్, పాల్గొన్నారు.

## జీఎంసీ ఔట్సోర్సింగ్ కార్మికులను కాంట్రాక్ట్ విధానంలోకి తీసుకోవాలి



**గుంటూరు మేజర్ న్యూస్:**

ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మద్దిరాల జోసెఫ్ ఇమ్మానియేల్ (మ్యాని) ఆధ్వర్యంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖల సహాయ మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ని బృందావన్ గార్డెన్స్ లోని వారి కార్యాలయంలో యూనియన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముందుగా మంత్రి ని పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మ్యానీ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థలో ఔట్సోర్సింగ్ పద్ధతి పై విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులను ప్యూర్ లీ కాంట్రాక్ట్ విధానంలోకి తీసుకొచ్చే విధంగా సంబంధిత శాఖామాత్యులు పి నారాయణకి సిఫార్సు చేయవలసినదిగా కోరుతూ అందుకు తగ్గ అన్ని అర్హతలు వీరికి ఉన్నాయని వీరిని ప్రభుత్వం గుర్తించి కాంటాక్ట్ పద్ధతిలోకి తీసుకొచ్చే విధంగా సిఫార్సు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యుడు పసుపులేటి నాగేశ్వరరావు, కిషోర్ అలాగే మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగులు పాల్గొనటం జరిగింది.

## మాన్యశ్రీ కాన్షీరామ్ విగ్రహం పునర్నిర్మాణంనకు స్థలం ఇవ్వండి

**నగర కమిషనర్ని కోరిన బిఎస్పి జిల్లా అధ్యక్షులు కూరపాటి**



**గుంటూరు మేజర్ న్యూస్:**

ఫ్లై ఓవర్ నిర్మాణం నిమిత్తం గుంటూరు నగరంలోని ఏసీ కాలేజీ ఎదురుగా ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్షీరామ్ విగ్రహమును సముచిత ప్రదేశంలో పునర్నిర్మాణం నకు అనుమతి ఇవ్వవలసినదిగా నగర కమిషనర్ పులి శ్రీనివాసరావుని కలిసి వినత పత్రమును అందజేసినాము. ఈ కార్యక్రమమునకు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూరపాటి. సుబ్బారావు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి గూడవల్లి. మణి కుమారి, గుంటూరు తూర్పు అధ్యక్షులు మన్నేపల్లి శ్యామ్, గుంటూరు తూర్పు నియోజకవర్గం కన్వీనర్ పచ్చిగొళ్ల.రవితేజ, తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జి శృంగారపాటి బాబురావు ఉపాధ్యక్షులు అహ్మద్ సాదిక్ పాల్గొన్నారు.

## వైసిపి ప్రభంజనానికి నాలుగేళ్లు



సత్తెనపల్లి మేజర్ న్యూస్: చరిత్రలో నిలిచిపోయిన సత్తెనపల్లి మున్సిపాలిటీ విజయం. నాలుగు దశాబ్దాల క్రితం ఏర్పడిన ఈ మున్సిపాలిటీ గతంలో ఎన్నడు ఎరగని రీతిలో వైయస్సార్ సిపి అఖండ విజయాన్ని సాధించింది. 31 కౌన్సిల్ స్థానాలు ఉన్న ఈ మున్సిపాలిటీలో 2021 లో ఎన్నికల జరగగా 24 స్థానాలలో వైఎస్ఆర్సిపి, నాలుగు స్థానాల్లో తెలుగుదేశం, రెండు స్థానాలలో ఇండిపెండెంట్ లు, ఒక స్థానంలో జనసేన పార్టీలు విజయం సాధించాయి. చల్లంచర్ల లక్ష్మి తులసి మున్సిపల్ చైర్ పర్సన్ కాగా, ముస్లిం సమాజ వర్గానికి చెందిన షేక్ నాగూర్ మీరాన్, ఎస్టీ సమాజికవర్గానికి చెందిన కోటేశ్వరావు నాయక్ లు వైస్ చైర్మన్లు గా కొన సాగుతున్నారు. వైయస్సార్సీపి నుండి ముగ్గురు కౌన్సిలర్లు ప్రస్తుత అధికార పార్టీ తెలుగుదేశంలో చేరారు. కౌన్సిల్ కు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజాప్రతినిధులకు స్థానికులు అభినందనలు తెలియజేస్తున్నారు. గత నాలుగేళ్లుగా సహకరించిన మున్సిపల్ అధికారులకు, వార్డు ప్రజలకు కృతజ్ఞతలు.

## గురజాలమాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి త్వరగా కోలుకోవాలి - అంబటి కోటయ్య



**మాచవరం, మేజర్ న్యూస్**

గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మాజీ సొసైటీ అధ్యక్షులు అంబటి కోటయ్య అన్నారు కాసు మహేష్ రెడ్డికి ఇటీవల స్వల్ప గాయాలు కావడంతో అంబటి కోటయ్య ఆధ్వ ర్యంలో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు అనంతరం నరస రావుపేటలోని కాసు మహేష్ రెడ్డి నివాసంలో ఆయన కలిసి పరామర్శించారు కాసు మహేష్ రెడ్డిత్వరగా కోలుకోవాలని అంబటి కోటయ్య అన్నారు కాసు మహేష్ రెడ్డిని కలిసిన వారిలో వైసీపీ నాయకులు షేక్ మాబు బుడే సాహెబ్ ఖాజావలి కోడూరి రాజు జ్వాలాపురి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న పిచ్చయ్యను పరామర్శించిన టీటీడీపాలకమండలి సభ్యులు జంగా

మాచవరం, మేజర్ న్యూస్ మాచవరం మండలం కొత్త గణేషన్ పాడు గ్రామంలో అనారోగ్యంతో మంచాన బారిన పడిన నంబుల పిచ్చయ్య ను సోమవారం టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి పరామర్శించారు. ఈ సందర్భంగా పిచ్చయ్య ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జంగా కృష్ణమూర్తి వెంట పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య కొత్త గణేషన్ పాడు టిడిపి నాయకులు చల్లగుండ్లబిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు



## మహిళలు భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం

**- జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు ఐపీఎస్.**



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు,బాలికల భద్రత కొరకు శక్తి యాప్ను ప్రవేశపెట్టడం జరిగింది. కావున ఈ రోజు పోలీసు ప్రధాన కార్యాలయానికి ప్రజాసమస్యల పరిష్కార వేదిక కు విచ్చేసిన మహిళలకు శ్రీ ఎస్పీ శక్తి కరపత్రాలు పంచి వాటి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.అనంతరం శక్తి పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు,అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని కావున పల్నాడు జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ,గృహిణిలు విద్యార్థినిలు,బాలికలు వారి యొక్క ఫోన్లు నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలని పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు.ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ నకు డయల్ 112 నెంబరుకు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతీ ఒక్క మహిళ, విద్యార్థినిలు,బాలికలు,ఉద్యోగినులు, గృహిణులు మీ యొక్క ఫోన్లు నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం(డౌన్లోడ్) చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస ఐపిఎస్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) సంతోష్ , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకట రమణ , మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుభాషిణి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజన్-2020 విజయమే 2047 స్వప్నం సాకారానికి స్ఫూర్తి: చీఫ్ విప్ జీవీ




**వినుకొండ మేజర్ న్యూస్**

స్వర్ణాంధ్ర విజన్ -2047 డాక్యుమెంట్ పై చర్చ సందర్భంగా మాట్లాడిన జీవీ ముఖ్యమంత్రి చంద్ర బాబు గతంలో విజన్ -2020 ద్వారా సాధించిన విజయాలే 2027 స్వప్నం సాకారానికి స్ఫూర్తి అన్నారు ప్రభుత్వ చీఫ్‌వి ప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. చంద్రబాబుకు - జగన్‌కు బాధ్యతగల తండ్రి ప్రణాళికలు, తాగుబోతు కొడుకు చేసిన దివాళాకోరు పనులకు ఉన్నంత తేడా ఉందని, అది ప్రజలు ఇప్పటికే గమనించారని ఎద్దేవా చేశారు. ప్రజల భాగస్వామ్యం, ఎన్డీయే ఆధ్వర్యంలో సుస్థిర ప్రభుత్వంతోనే విజన్-2047 తప్పక నెరవేరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారాయన. సోమవారం అసెంబ్లీలో ఈ మేరకు జరిగిన చర్చలో మాట్లాడారు చీఫ్ విప్ జీవీ. ఎన్డీయే ప్రభుత్వం ఆకాంక్ష, చంద్రబాబు ఆశయం ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో 2047 కల్లా అన్ని రంగాల్లో నంబర్-1గా నిలబడాలన్న లక్ష్యం సాధించడమే అన్నారు. పేదరిక నిర్మూలన కోసం తీసుకున్న ఇంటికో పారిశ్రామికవేత్త నినాదం తప్పక ఫలితాలు ఇస్తుందని తెలి పారు. చంద్రబాబు అప్పట్లో విజన్-2020 అంటే కొందరు నమ్మలేదని, కంప్యూటర్లు అన్నం పెడ తాయని అనుమానం వ్యక్తం చేసిన వారికి సైబరాబాద్ అభివృద్ధే ఒక నిదర్శనమన్నారు. 1996 లో ఉమ్మడి ఏపీ ఐటీ ఆదాయం రూ.5వేల కోట్లు ఉంటే 2023-24లో హైదరాబాద్ నుంచి 2.7లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయన్నారు. ప్రతి రైతు కుటుంబం నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు వచ్చారని.. వారంతా దేశ విదేశాల్లో స్థిరపడ్డారన్నారు. అమెరికా తలసరి ఆదాయం 60వేల డాలర్లుగా ఉంటే... అక్కడ స్థిరపడిన తెలుగువారి తలసరి ఆదాయం లక్షా 20వేల డాలర్లనిగుర్తు చేశారు. ఇప్పుడు అదే తరహాలో ఏపీకి 2047లో తలసరి ఆదాయం రూ.35లక్షలు సాధించాలని లక్ష్యం పెట్టుకున్నారని.. తప్పక సాధిస్తామన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు చేసిన అభివృద్ధిని జగన్ సర్వనాశనం చేశాడని ఆ కలలన్నీ ఇప్పుడు తిరిగి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ చేసిన తప్పిదాలు, ఆలస్యంతో పోలవరం, అమరావతి నిర్మాణ వ్యయం వేల కోట్లు పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రైతుల ఆదాయం నంబర్-1 స్థానంలో ఉంటే జగన్ ఆత్మహత్యల్లో 3వ స్థానంలో నిలిపారన్నారు. నీతి ఆయోగ్ నివేదికల ప్రకారం నాడు నాణ్యమైన విద్యలో ఏపీ 3వ స్థానంలో ఉంటే... జగన్ 19వ స్థానానానికిపడేశారన్నారు. పట్టిసీమ ద్వారా రూ. 50వేల కోట్ల దిగుబడులు సాధిస్తే దాన్నీ కూడా ఆపేశారని వాపోయారు. నాడు రూ. 5లక్షల కోట్ల పెట్టుబడులతో 5.14 లక్షల ఉద్యోగాలు కల్పించామని, అప్పట్లో 4శాతం ఉన్న నిరుద్యోగాన్ని జగన్ 24శాతానికి చేర్చారన్నారు. అందు కే ప్రభుత్వానికి ప్రభుత్వానికి ఉన్న ఈ తేడాను గమనించి ప్రజలు ఎన్డీయేతోనే ఉంటే స్వర్ణాంధ్రప్రదేశ్ స్వప్నం తప్పక సాధించితీరతామన్నారు. దుర్మార్గులకి అవకాశం ఇవ్వకూడదని సూచించారు. చంద్రబాబు తలపెట్టిన నాలెడ్జ్ ఎకానమీ ద్వారా లక్షల ఉద్యోగాలు. 5 నదుల అనుసంధానంతో 30లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని.. ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్‌తో పాటు సంపన్నరాష్ట్రంగా దేశంలోనే నంబర్-1 గా నిలుస్తామని ధీమా వ్యక్తం చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

### - మాచవరం మండలంలో 98% శాతం విద్యార్థులుహాజరు







**మాచవరం , మేజర్ న్యూస్** మాచవరం మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరెడ్డి శ్రీధర్లు తెలిపారు మాచవరంలో జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు జీకే పబ్లిక్ హైస్కూల్లో ఎగ్జామ్స్ సెంటర్లు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు 9 గంటలకల్లా హాజరయ్యారు మొదటి రోజు కావడంతో విద్యార్థులు తల్లిదండ్రుల హడావుడి కనిపించింది మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్ పరీక్షా కేంద్రంలో 244 మంది విద్యార్థులకు గాను 234 మంది విద్యార్థులు హాజరుకాగా 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు అన్నారు అలాగే జీకే పబ్లిక్ స్కూల్లో 231 మంది విద్యార్థులకు గాను 230 మంది విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైరహాజరయ్యారు మొత్తం 475 మందికి గాను 464 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 11 మంది గైర్హాజరయ్యారు మొత్తం 98 శాతం హాజరు నమోదయిందని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థుల సౌకర్యం కొరకు ఆర్టీసీ పిడుగురాళ్ల డిఎం కోటేశ్వరరావు నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి పల్లెగా తెలుగు బస్సుల ద్వారా ఉచిత సేవలు అందించారు. విద్యార్థులు కూడా సమయానికి ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకొని ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు త్రాగునీరు మెడికల్ క్యాంపు తో పాటు మెరుగైన వసతులు ఏర్పాటు చేశామని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు మొదటి పరీక్ష తెలుగు పేపర్ చాలా ఈజీగా ఉందని విద్యార్థులు ఆనందంగా వ్యక్తం చేశారు అలాగే జిల్లా పరిషత్ హై స్కూల్లో చీఫ్ సూపర్డెంట్ గా ఎస్ హనుమంతరావు డిపార్ట్మెంట్ ఆఫీసర్గా ఎం కృష్ణమూర్తి జీకే పబ్లిక్ స్కూల్లో చీప్ సూపర్డెంట్ గా ఎం ఎన్ ప్రకాష్ డిపార్ట్మెంట్ అధికారిగా బి శ్రీనివాసరావులు తో పాటు 32 మంది ఇన్విజిలేటర్లు ఈ పరీక్షా కేంద్రాలు పర్యవేక్షించారు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరీక్షా కేంద్రాలకు రెండు వందల మీటర్ల దూరంలో ఉండాలన్నారు

## మాచవరం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా వేదికకు 4 అర్జీలు

**మాచవరం , మేజర్ న్యూస్**

మాచవరం మండలం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వేదికకు నాలుగు అర్జీలు అందాయని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం నుండి రెండు అర్జీలు మాచవరం కార్యాలయానికి రెండు అర్జీలు అంది అన్నారు నాలుగు అర్జీలు కూడా భూ సమస్యలపైనే అందాయన్నారు వీటిని వెంటనే సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరిస్తామని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు అలాగే మాచవరంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలను కూడా ఆయన పర్యవేక్షించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులతో మాట్లాడి విద్యార్థుల సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు



## మానవత్వం చాటుకున్న పిడుగురాళ్ల రూరల్ ఎస్సై మోహన్



**నకరికల్లు మేజర్ న్యూస్**

నకరికల్లు మండలం దేచవరం మిద్దె వద్ద మాచర్ల పట్టణానికి చెందిన యువకులు నరసరావుపేటకు వెళ్తుండగా సైడ్ నుండి మొక్కజొన్న కటింగ్ మిషన్ తగలటంతో యువ కులు క్రింద పడిపోయారు. ఇద్దరికీ చిన్నపాటి గాయాలు మరొకరికి ముఖం పైన కంటి పైన గాయాలు అవటం వలన రక్తస్రావము ఎక్కువగా అయినది. సంఘటన స్థలం వద్ద మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ నాగూర్ ఉన్నారు.ఆయన వెంటనే అంబులెన్స్ కు ఫోన్ చేసి ప్రమాద విషయాన్ని తెలిపారు. పిడుగురాళ్ల నుండి నరసరావుపేట వైపు వెళ్తున్న రూరల్ ఎస్ఐ మోహన్ కు విషయం తెలియపరచడంతో ఆయన మానవత్వం చాటుకొని దెబ్బలు తగిలిన యువకు లను చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు.

### తెదేపా జాతీయ కార్యాలయంలో

## ఫిర్యాదులు స్వీకరించిన మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురుమూర్తి పాల్గొన్నారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారదిశగా సంబంధిత అధికారులతో మాట్లాడిన మన్నవ మోహనకృష్ణ . గత ప్రభుత్వ హయాంలో పడిన బాధలు చెప్పుకొని తీవ్ర ఇబ్బందులు పడినవి గుర్తుచేసుకొని భాదితులు భాదపడుతున్నారు. వైకాపా నాయకులు అవినీతికి పాలుపడి ప్రజాసమస్యలను గాలికి వదిలేసినా కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉండి ప్రజాసమస్యల పరిష్కార దిశగా పనిచేస్తుందని మన్నవ మోహనకృష్ణ అన్నారు. బాపట్ల జిల్లా అద్దంకికి చెందిన నారిశెట్టి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ.. తాను కొనుగోలు చేసిన భూమిని దొంగ రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా.. తనపైకి దౌర్జన్యం చేస్తూ.. తనను చంపుతామని బెదిరిస్తున్నారని.. ఆక్రమణ దారులకు అధికారులు వత్తాసు పలుకుతూ తప్పుడు రిపోర్ట్ లు ఇస్తున్నారని.. తమ వద్ద ఉన్న ఆధారాలు పరిశీలించి తమ భూమిని కబ్జా నుండి విడిపించాలని మన్నవ మోహనకృష్ణ ని, గురుమూర్తి ని కోరారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొత్తపల్లె, గోకవరం మజరా, యం. లింగాపురం గ్రామాలకు చెందిన పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తూ.. రైతులకు సాగునీటికోసం చెరువును నిర్మించి నీటి పారుదల కోసం కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో నీరంతా తూము ద్వారా వాగుకు వృథాగా పోతుందని.. దయ చేసి కాలువలు ఏర్పాటు చేసి సాగు నీటి సమస్యను పరిష్కరించాలని మన్నవ మోహనకృష్ణ ని కోరారు. కడప జిల్లా చెందిన ఎస్. బాషా విజ్ఞప్తి చేస్తూ.. కడప టౌన్ నందు ప్రైవేట్ స్థలాల్లో ఎగ్జిబిషన్ లు పెట్టకూడదని గత ప్రభుత్వంలో తీర్మానం చేడంతో దాదాపు 300 కుటుంబాలకు పైగా ఉపాధి కోల్పోయారని.. ఎగ్జిబిషన్ లు పెట్టుకోవడానికి పర్మిషన్ లు ఇప్పించి ఆదుకోవాలని మన్నవ మోహనకృష్ణ ని కోరారు.

# ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి పిటీషన్ ను పరిష్కరించే క్రమంలో పిటీషనర్ ను సంప్రదించ కుండా క్లోజ్ చేయరాదని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మి కుమారి గంగరాజు, డిఆర్ఓ షేక్. ఖాజావలి ప్రజల నుండి 217 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించా లన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించా లన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ లో వున్న పిటీషన్లు ముందుగా పరిష్కరించా లన్నారు. వివిధ శాఖలకు చెందిన 37 పీటీషన్లు బియాండ్ ఎస్ ఎల్‌లోకి వెళ్ళే అవకాశం వున్నందున వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపు ఎట్టి పరిస్తితుల్లోను పరిష్కరించాల్సి వుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు పరచాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా కేసు కంటెప్ట్ వరకు వెళ్ళకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ జ్యోతిబసు, సిపిఓ శేషశ్రీ, డీఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మీ, శంకర్, ప్రసాద్, డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ, డిఎస్ఓ కోమలి పద్మ, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్, ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కరపత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా రూపొందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రచార కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తో కలసి ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంట కుంటల ఏర్పాటు, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత కాంపోస్ట్ యూనిట్లు, గోకులం షెడ్ల నిర్మాణం, పండ్ల పూల తోటల పెంపకం వంటి అంశాలపై వివరాలను కరపత్రంలో ప్రచురించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మి కుమారి, గంగరాజు, డిఆర్ఓ షేక్. ఖాజావలి, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, పీడీ డీఆర్డిఏ, డ్వామా పీడీ లు విజయలక్ష్మీ, వి. శంకర్, డిపిఓ నాగసాయి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 |
| ఎం.ఏడుకొండలు<br>సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి<br>సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి రిపోర్టర్<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |

| | | | | |
|---|---|---|---|---|
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | వి.వెంకటరెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 80191 99991 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |